అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం
తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 188 | 06-10-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## తెలంగాణలో భాజపాను అధికారంలోకి
# తెచ్చుకుందాం'



### కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు మంచివి.. ఓడిపోతే కాదా?: రామచందర్‌రావు

హైదరాబాద్:

**నెహ్రూ కుటుంబంలోని వ్యక్తి ప్రధాని కావడంలేదని కాంగ్రెస్ నేతలు ఓర్వలేకపోతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అందుకే భాజపా అక్రమంగా గెలుస్తోందని నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు చెప్పినట్లుగా ఎన్నికలు అక్రమంగా జరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి కూడా చట్టవిరుద్ధంగా గెలుపొందారని, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలనూ రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.**

"గతంలో కేసీఆర్ కుటుంబం, ఇప్పుడు రేవంత్ బ్రదర్స్ బాగుపడుతున్నారు తప్పితే తెలంగాణ ప్రజలు మాత్రం బాగుపడడం లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ, దిల్లీకి మూటలు పంపడానికి ఉన్నాయా? మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి.. ఓడిపోతే మంచివి కాదా? తెలంగాణలో భాజపాను అధికారంలోకి తెచ్చుకుందాం" అని రామచందర్‌రావు పిలుపునిచ్చారు.



అర్థం లేకుండా విమర్శలు
## చేస్తారా?: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ఏపీలోని మదనపల్లెలో ఈనెల 2న జరిగిన కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన పోస్టుపై అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య రాజకీయ దుమారం నెలకొంది. ఆ కార్యక్రమంలో కొంతమంది ఉద్యోగాలు కావాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిమాండ్ చేశారని, ఆమె మాట్లాడుతుండగా మధ్యలో అడ్డుకున్నారని సులేమాన్ ఖాన్ అనే వ్యక్తి ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆ పోస్టును జైరాం రమేష్ రీపోస్ట్ చేస్తూ నిర్మలపై విమర్శలు చేశారు."ప్రజల్లో కేంద్రంపై ఎంత వ్యతిరేకత ఉందో కేంద్ర ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు.

2



కరెన్సీ నోటును
## అవమానించిన మహిళ అరెస్ట్..

మహాత్మా గాంధీపై అసభ్యకరంగా రీల్ చేసినందుకు ఓ మహిళా కంటెంట్ క్రియేటర్ అరెస్టయ్యారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన 47 సిమ్రాన్ పటేల్ రీల్స్ చేసి ఇన్‌స్ట?గ్రాంలో క్రమం తప్పకుండా పోస్టులు పెడుతుంటారు. ఈనెల 1న రూ.500 కరెన్సీ నోటు తీసుకుని ఒక రీల్ చేశారు. ఆ రీల్‌ను ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేశారు. అయితే, ఆ రీల్‌లో ఆమె కరెన్సీ నోటును అసభ్యకరంగా హ్యాండిల్ చేశారన్న ఫిర్యాదుతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి కటకటాలకు తరలించారు.

ముందుగా ఆమె ఇంటికి వెళ్లి సిమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు.అయితే, తాను చేసిన పనికి సిమ్రాన్ క్షమాపణలు చెప్పారు.

2



2

నార్త్‌ఈస్ట్ ఢిల్లీలో ఎన్‌కౌంటర్..
## ఇద్దరు నిందితుల కాళ్లలోకి బుల్లెట్లు

నార్త్‌ఈస్ట్ ఢిల్లీ జిల్లాలో ఇవాళ (సోమవారం) పోలీసులు, ఇద్దరు అనుమానిత గ్యాంగ్ సభ్యుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొహమ్మద్ కైఫ్, మొహమ్మద్ జసీమ్ అనే ఇద్దరు నిందితులు గాయపడ్డారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉస్మాన్‌పూర్‌లోని తమ ఇంటికి చేరుకునేందుకు గ్యాంగ్ సభ్యులు కైఫ్, జసీమ్ అటవీ ప్రాంతం మీదుగా వెళ్లనున్నారనే సమాచారం.

రామప్పను కాపాడేందుకు
## పెద్దఎత్తున ఉద్యమిస్తాం: కేటీఆర్



సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడం అయిపోయిందని.. ఇప్పుడు భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని ధ్వజమత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు.



2

ఆ రికార్డులను సమర్పించండి..
## ఈసీకి సుప్రీం కోర్టు ఆదేశం

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలతో దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈసీకి నోటీసులు జారీ చేసింది. ఓటర్ల నమోదుకు ఉద్దేశించిన పారం-6 నిర్ణయాల రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. ఫారం-6 సవరణలు, ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే.**

సన్న బియ్యం ధరలపై
## హరీశ్ ఫైర్..

### నాలుగు నెలల్లో 25 శాతం పెరిగాయంటూ విమర్శలు



2

అక్టోబర్ 5: రాష్ట్రంలో నిత్యావసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతోందన్నారు. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వాహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలను
## పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

2



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. ఈరోజు(సోమవారం) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో.. నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు.

2



## గోల్డ్ షాప్‌లో భారీ చోరీ.. రూ.2 కోట్ల వజ్రాల అపహరణ

2

యూఎస్, ఇరాన్ యద్ధానికి
## ఇంకా పరిష్కారం రాలేదు: అరాఘ్చి



అమెరికా- ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ఇంకా పరిష్కారం దొరకలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అన్నారు. న్యాయం, ఇచ్చిపుచ్చుకొనే మార్గాల ద్వారానే రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం టెహ్రాన్‌లో దౌత్యవేత్తలు, విదేశాంగ ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు.

# వివోఏ పై దాడి చేసిన పీకే మల్లేపల్లి పెత్తందారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. సిఐటియు డిమాండ్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

మహిళా వివోఏ మాధవి పై దాడి చేసిన నల్గొండ జిల్లా పీకే మల్లేపల్లి గ్రామ పెత్తందారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా చింతపల్లి మండలం, పీకే మల్లేపల్లి గ్రామంలో వివోఏగా విధులు నిర్వహిస్తున్న మాధవి పై దాడి చేసిన గ్రామ పెత్తందారులపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గాంధీ జయంతి రోజున గ్రామసభ నిర్వహిస్తుండగా, పట్టపగలే అందరూ చూస్తుండగా మహిళా అని చూడకుండా నిర్దాక్షిణ్యంగా దాడి చేసిన గ్రామ పెత్తందారులను అరెస్టు చేయడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నదని ప్రశ్నించారు. దాడి చేసిన పెత్తందారిపై గ్రామ, జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఇటువంటి బరితెగింపు చర్యలకు పాల్పడ్డాడని విమర్శించారు. ప్రస్తుతం పని చేస్తున్న వివోఏ మాధవిని తొలగించి, పెత్తందారుడు తమ కుటుంబానికి చెందిన వారిని వివోఏ గా నియమించుకోవా లనే దురుద్దేశంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని విమర్శించారు. తనపై దాడి చేసిన పెత్తందారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్న వివోఏ లపై జరుగుతున్న ఇటువంటి దాడులను యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. తక్షణమే వివోఏ మాధవి పై దాడికి పాల్పడిన పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివోఏ ల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,జిల్లా స్థాయిలో అధికార వేధింపులను అరికట్టాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డ్యాం అంజి,సంఘాల తిమ్మప్ప,ఉపాధ్యక్షులు తిరుమలేష్, అపర్ణ,మంగమ్మ,తులసి,రూతమ్మ, రాధ,జిల్లా సహాయ కార్యదర్శి యం.శ్రీనివాస్ నాయకులు మహేందర్,ఆదాకర్ వెంకటేష్, పాల్గొన్నారు.

# ప్రజావాణి.. బాధితులకు భరోసా



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ 18 మంది ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విన్నారు. ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.
స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ ప్రజావాణిలో భూ వివాదాలు 5, వ్యక్తిగత గొడవలు 2, భర్త వేధింపులు 2, కుటుంబ తగాదాలు 3, చీటింగ్ 3, ఇతర సమస్యలకు సంబంధించి 3 ఫిర్యాదులు అందాయి. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పురోగతిని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**24ఐ7 గస్తీతో నేరాల నియంత్రణ.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం**

**గద్వాల టౌన్ అక్షరకలం:**

గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, బీట్ బుక్స్, జనరల్ డైరీ, సీసీటీఎన్‌ఎస్ పనితీరును పరిశీలించారు. ఆన్‌లైన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి పెండింగ్ లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ

బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్లు, బీట్ సిబ్బంది గస్తీ వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. 24ఐ7 పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టాలని సూచించారు. డయల్ 112కు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజలకు పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో గద్వాల రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష

-సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు

-ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం

-ఐక్య కార్యాచరణ తర్వాతే ఐక్యత

-అధికారం ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకు...?

-ఐజెయు మీట్ ద ప్రెస్లోలో సిపిఎం నేత తమ్మినేని

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు, ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్లకు సూచించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని




ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు. ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ క్రమంలోనే దిమాగినక్సల్స్ పదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నక్సల్స్ పేరుతో అడవుల్లోని సాయుధులను హతమార్చినట్లు ఆలోచించగలిగి సమాజం కోసం పనిచేసే వారిని దిమాగి నక్సల్స్ పేరుతో హతమారుస్తారా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపి గ్రాఫ్ పడిపోతుందని 2014లో సంక్షేమం, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వచ్చిన బిజెపి 2024 నాటికి మతాన్ని ఎజెండాగా చేసిందని బిజెపి కేవలం టిడిపి, ఇతర మిత్ర పక్షాల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగిందన్నారు. అమెరికాకు మోడీ దాసోహం అంటుండగా అమెరికాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అక్కడి ప్రజలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని తమ్మినేని తెలిపారు. భారతదేశంలో అవినీతి వ్యవస్థీకృతమవుతుందని ఆయన తెలిపారు. వ్యవస్థీకృతమైన అవినీతి పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టించేందుకే విపక్షంపై ఆరోపణలు చేసి రాద్ధాంతం చేస్తుందని చివరకు ఏమి తేల్చలేని స్థితికి దిగజారుతుందన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ కూడా ప్రకటనలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ ప్రకటించడం లేదన్నారు. రాష్ట్రంలో మూడో ఫ్రంట్కు అవకాశం లేదని తమ్మినేని తెలిపారు. కమ్యూనిస్టుల సమీకరణ శక్తి తగ్గుతుందన్న ప్రశ్నకు తమ్మినేని సమాధానం ఇస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో వచ్చిన మార్పులు కొంత కారణమని కానీ ప్రజల సమస్యలపై నిరంతర ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు. వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు. జన్జ ఉద్యమం అంతకు ముందు రైతు ఉద్యమం ఈ దేశంలో ఇటీవల కాలంలో అపూర్వ విజయాలు సాధించాయని రైతు ఉద్యమం నల్ల చట్టాలను రద్దు చేయించగలిగితే జనీ ధర్మేంద్ర ప్రధాన న్ను రాజీనామా చేయించిందని ఇప్పుడు ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేయాలని లేని పక్షంలో జన్జీతో పాటు వామపక్షాలు, కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఉద్యమిస్తాయన్నారు. జనీ డిమాండ్లు కమ్యూనిస్టుల డిమాండ్లనని ఆయన తెలిపారు. సిపిఎం నాయకుని హత్యకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గంలో జరిగినప్పుడు ఎవరు హత్య చేశారో తేల్చాల్సిన బాధ్యత ఆయనకే ఉందని హంతకులను అరెస్టు చేయండి అంటూ ఇప్పటికే సిపిఎం పలు ఆందోళనలు చేపట్టిందని ఒక ప్రశ్నకు సమాధానంగా తమ్మినేని తెలిపారు. ఒకరిద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారశైలి కారణంగానే ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక స్థానం ఏకగ్రీవమైందని అది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఖమ్మం జర్నలిస్టులు తమ్మినేనిని శాలువతో సత్కరించారు.

# సింగరేణి కంపెనీ వాస్తవ లాభాలు ప్రకటించాలని కోరుతూ మైన్స్ పై ఏఐటియుసి ఆధ్వర్యంలో ఇల్లందులో ధర్నాలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం షిఫ్ట్ లొ జెకెఓసిపి, కేఓసి, జీఎం ఆఫీసు, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్, ఎస్‌డిపిసీ డిపార్ట్మెంట్, ఏరియా స్టోర్, ఏరియా హాస్పిటల్ లవద్ద ధర్నాలు నిర్వహించి డిపార్ట్మెంట్ల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా సంస్థ లాభాల్లో వాటా ప్రకటించి చెల్లించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోందని, 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లాభాలను ఇప్పటివరకు ప్రకటించకపోవడం పట్ల కార్మికవర్గంలో తీవ్ర ఆందోళన నెలకొందని,
సింగరేణి సంస్థ అభివృద్ధిలో, బొగ్గు ఉత్పత్తి సాధనలో, సంస్థకు లాభాలు ఆర్జించి పెట్టడంలో కార్మికుల శ్రమ, అంకితభావం ఎంతో కీలకమైనవని కార్మికుల కృషి ఫలితంగా సంస్థకు లాభాలు వచ్చినప్పుడు, ఆ లాభాల్లో కార్మికులకు తగిన వాటా కల్పించడం యాజమాన్యం బాధ్యతగా గుర్తించాలని నజీర్



అన్నారు.గత సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గుర్తింపు పొందిన కార్మిక సంఘంతో చర్చించి, గౌరవ ముఖ్యమంత్రి సమక్షంలో కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ప్రకటించి చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేస్తున్నదని,మరోవైపు, సింగరేణి సంస్థలో ఎన్నడూ లేనివిధంగా ఉత్పత్తికి, కార్మికుల రక్షణకు అవసరమైన మెటీరియల్, పరికరాల కొరత ఏర్పడుతున్నట్లు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అవసరమైన మెటీరియల్ కొనుగోలుకు నిధులు లేవని యాజమాన్యం పేర్కొంటున్న పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు, కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడానికి అవసరమైన పరికరాలు, మెటీరియల్‌ను సమకూర్చడం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాల్సిన బాధ్యత వుందని ఇదే పరిస్థితి కొనసాగితే, అక్టోబర్, నవంబర్ నెలల్లో కార్మికులకు చెల్లించాల్సిన పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పి.ఎల్.ఆర్.ఎస్. (పిఎల్ఆర్) వంటి ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. తద్వారా కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,
సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టీ జీ జెన్కో), తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ప్రసార సంస్థ నుండి సుమారు రూ.59,000 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నట్లు పేర్కొనబడుతున్నదని, ఈ భారీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇప్పించేలా చర్యలు తీసుకుంటే, సంస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి, ఉత్పత్తి మరియు రక్షణకు అవసరమైన మెటీరియల్‌ను సమకూర్చడానికి, కార్మికులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించడానికి అవకాశం ఏర్పడుతుందని అయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులొత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు మాలోత్ హరిసింగ్, దాట్ల వేంకటేశ్వర్లు, కలవల సిద్దార్థ్, జక్కుల శ్రీనివాస్,నూనావత్ లచ్చిరామ్, చాంద్ పాష, చెరుకు సారయ్య, చిక్కా శ్రీనివాస్, పి యుగేందర్,విజయ్ శ్రీనివాస్, గుగ్గిల్ల శ్రీనివాస్, మంగపతి రావు, కొంటు వీరస్వామి, మేగరాజు, మఖ్బుల్ షరీఫ్, రావూజీ,గుగులొత్ వీరన్న, రవి,బట్టు రవి, వేంకటరెడ్డి, జర్పుల నరేష్, సంతోష్ కుమార్, సింధు ప్రియ, రహమత్, రజనీ, స్వరూప, అపర్ణ, మౌనిక, సుమలత, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండలం యంనోనిపల్లిలో పంట ఎండిపోయింది...

**ధన్వాడ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించాలి :**

**నారాయణపేట, అక్టోబర్,05, అక్షర కలం**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్యకు చెందిన 5 ఎకరాల్లో సాగు చేసిన పంట బోరులో నీటి మట్టం పూర్తిగా ఇంకిపోవడంతో ఎండిపోయింది. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు నీళ్లు లేక ఎండిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటోంది. ఇదే పరిస్థితి గ్రామంలోని ఇతర రైతులకు కూడా ఎదురైందని, పలువురు రైతులు బోర్లు వేసినా నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని స్థానికులు తెలిపారు.



ధన్వాడ, మండలాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, దీంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేవలం యంనోనిపల్లి గ్రామమే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, వెంటనే ధన్వాడ మండల కేంద్రాన్ని, యంనోనిపల్లి గ్రామాన్ని కరువు ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాయి. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాయి. ఈ విషయమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, పంట ఎండిపోయిన ప్రాంతాలను పరిశీలించి, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం కరువు ప్రాంతంగా గుర్తించే ప్రక్రియను చేపట్టాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని, లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**నారాయణపేట, అక్టోబర్, 05, అక్షర కలం;**

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 19 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి. అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు...... జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చే జారీ చేయబడింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సామాన్యులపై ధరల మోత!?

**ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ఈసారి భారత్?లోకి నైరుతి ఆగమనం ఆలస్యమైంది. భారత వాతావరణ శాఖ మే 26న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. జూన్ 1వ తేదీన కూడా ప్రవేశించలేదు. నాలుగు రోజులు ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి. కానీ ఆశించినంతంగా వర్షాలు కురవలేదు. ఈ లోటు వర్షపాతంతో నీటి ఎద్దడి ఎక్కవగా ఉండే ప్రమాదం ఉంది. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం సజావుగా సాగక వ్యవసాయాధారిత సరుకులపై తీవ్ర ప్రభావం చెపే ప్రమాదం లేకపోలేదు. తద్వారా సామాన్యులపై ధరల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఆహార సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ మధ్య న్యూయార్క్ ఏషియా సొసైటీ వేదిక మీద భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రానున్న ఆహార సంక్షోభం గురించి చేసిన హెచ్చరికలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి.. ఆయన చేసిన హెచ్చరిక కొత్తగా పుట్టుకు వచ్చింది కాదు. కొన్నాళ్లుగా దానిపై దేశంలో చర్చ నలుగుతూనే ఉన్నది. గోడదెబ్బ, చెంపదెబ్బ అన్నట్టుగా అంతర్జాతీయ సమస్యలు ఓ వైపు, పర్యావరణ క్షీణత మరోవైపు నుంచి తరుముతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇరాన్‌పై అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా చమురు, ఎరువుల సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా విధిస్తున్న పరిహార ఆంక్షలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు, ఇంధన ధరల అస్థిరత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి.**

ఈ సంక్షోభం భారత్ మీద ఎంత ప్రభావం చూపుతున్నదో నిర్ణయించేది మన దేశీయ సంసిద్ధత, విధానాల పటిష్టత, రాజకీయ విజ్ఞత మాత్రమే. దిగుమతులపై అధికంగా ఆధారపడటం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన బలహీనత. ఇంధనం, ఎరువులు, ముడిసరుకుల విషయంలో విదేశీ మార్కెట్లపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ ధరలు పెరిగితే దేశీయంగా ఆ భారం మోయక తప్పదు. మరోవైపు సబ్సిడీలు పెంచాల్సి రావడం సహజం, ఆర్థిక లోటు పెరుగుదల, పరిమిత ఆదాయ వనరులు ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సామర్థ్యానికి పరీక్షలుగా మారాయి. ఇక ఎల్ నినో ప్రభావం ఈ సవాళ్లకు మరొక అదనపు ముప్పును జోడిస్తున్నది. సాధారణంగా ఎల్ నినో వల్ల వర్షపాతం తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. దీనివల్ల పంటలు దెబ్బతిని ఆహార కొరత ఏర్పడుతుంది. మహారాష్ట్రలో ఇప్పటికే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది మొత్తంగా చూస్తే వర్షపాతం సాధారణ స్థాయిలో ఉన్నట్టు చెప్తున్నప్పటికీ, 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఇటీవలి వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టులోనే సుమారు 38 శాతం వరకు వర్షాభావం నమోదవడం, మొత్తం మాన్సూన్ కూడా సాధారణ స్థాయికి తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన వర్షాభావంలో భాగమే ఇది. దేశం మొత్తం గత దశాబ్దంలోనే కనిష్ఠ వర్షపాతం నమోదవడం ఈ సమస్యకు స్పష్టమైన సూచన. నాగార్జునసాగర్ వంటి కీలక జలాశయాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. ప్రవాహాలు అస్థిరంగా ఉండటం వల్ల భవిష్యత్ నీటి లభ్యతపై స్పష్టత లేదు. ముఖ్యంగా సెప్టెంబర్‌అక్టోబర్‌లో వచ్చే ప్రవాహాలపై ఆధారపడే పరిస్థితి గతంలో ఉన్నా, ఇప్పుడు వర్షాల అస్థిరత కారణంగా ఆ నమ్మకం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉన్నది. దక్షిణ భారత రాష్ట్రాల రిజర్వాయర్లు కేవలం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అందుబాటులో ఉన్న ప్రాజెక్టులను పడావుపెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల సాగునీరు తగిన స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. భూగర్భ నీటిమట్టాలు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు పంట పెట్టుబడుల సమస్య వేధిస్తున్నది. ఇవన్నీ వెరసి సాగును సంకటంలో పడేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఈసరికే రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు



కూడా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక కూరగాయలు, ఇతర సరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని విదేశాంగమంత్రి చేసిన హెచ్చరిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. ధరల సమస్య స్థానంలో తీవ్రమైన ఆహార కొరత ఎదురుకాకుండా చూడటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుసవాల్‌గా ఉంటుంది. తక్షణం వ్యవసాయరంగ సమస్యలపై అవి సమన్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఏది ఏమైనా ఈసారి ఎల్‌నినో సృష్టించిన ఈ పెను విపత్తును ముందుగా గ్రహించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ గండం నుండి గట్టెక్కే పరిస్థితులు లేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎస్. కృష్ణంరాజు

**నారాయణపేట, అక్టోబర్, 05, అక్షర కలం;**

ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్‌ఐ ఎస్. కృష్ణంరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై



నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎస్సై జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్, ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ధన్వాడ మండల పరిధిలో ప్రజలకు, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, మండల పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఎస్. కృష్ణంరాజు మాట్లాడుతూ... ధన్వాడ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకలాపాల అరికట్టడం, మహిళలు మరియు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీస్ శాఖకు సహకరించాలని నూతన ఎస్సై కోరారు.

## చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి : - ప్రజావాణిలో ఫిర్యాదు :

**నారాయణపేట, అక్టోబర్,05, అక్షర కలం;**

మరికల్, అక్టోబర్ 5: ఇబ్రహీంపట్నం చెరువు పరిరక్షణకు




తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. చెరువు పైభాగంలో ఉన్న మరికల్ డంపింగ్‌యార్డులో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని, చెత్త వల్ల చెరువు నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎండిపోయిన చెరువును సాగునీటి వనరుల నుంచి నీటిని విడుదల చేసి నింపాలని కోరారు. చెరువులో నీరు ఉంటే గ్రామ ప్రజలకు, పశువులకు ఉపయోగకరంగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోయిల్‌కొండ రఘు, దుల్ల వెంకటస్వామి, శాంతప్ప, దాసరి కుర్మన్న, దొంగ్రా వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి పీఏసీఎస్ పాలకవర్గం కృషి చేయాలి

**... జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**....అల్లీపూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్ ప్రమాణ స్వీకారం**

**రాయికల్ అక్టోబర్ 5(అక్షర కలం):**

అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా తంగెళ్ల రమేష్, డైరెక్టర్ల పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ



అని, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా పల్లె దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని, రాయికల్‌లో ఐదు పల్లె దవాఖానలు మంజూరయ్యాయని తెలిపారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణంతో 2,600 మందికి పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల--యావర్ రహదారి విస్తరణకు కృషి చేస్తానన్నారు.రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడానికే పరిమితమవుతుందని, ధాన్యం కొనుగోలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అర్హులైన వారికి త్వరలో చేయూత పింఛన్లు అందిస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజా ధనం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నూతన పీఏసీఎస్ పాలకవర్గం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి, ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ గౌతమి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, గ్రామ, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల హామీలు అమలు చేయాలి..బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర

రాయికల్ అక్టోబర్ 5(అక్షర కలం): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి డిమాండ్



చేశారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన సైకిల్ యాత్ర సోమవారం మహితాపూర్‌కు చేరుకుంది.గ్రామ శాఖ అధ్యక్షుడు సద్ది మహిపాల్‌రెడ్డి,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శివనీతి రమ్య ఆధ్వర్యంలో యాత్రకు స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..రైతులకు రూ.2 లక్షల వరకు సంపూర్ణ రుణమాఫీ, ఎకరానికి ఏటా రూ.15 వేల రైతు భరోసా,కౌలు రైతులకు రైతు భరోసా,పంటలకు బోనస్, రైతు కూలీలకు ఏటా రూ.12 వేల సాయం అందించాలని కోరారు. ఫసల్ బీమా అమలు చేయడంతో పాటు ముత్యంపేట,సారంగాపూర్, బోధన్ చక్కెర కర్మాగారాలను పునరుద్ధరించాలని,రైతు బీమా వయోపరిమితిని 65ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. శ్రీను,అమరేందర్,రాజు,హరీష్,లింగారెడ్డి,లక్ష్మీనారాయణ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం

**ప్రజావాణిలో బాధితుల సమస్యలు విన్న ఎస్పీ డి.జానకి**

**నిష్పక్షపాత విచారణతో సత్వర న్యాయం చేయాలని ఆదేశం**

మహబూబ్‌నగర్. అక్టోబర్ 5.అక్షర కలం : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ



సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఆమె ఓపికగా విని, అందజేసిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి.. ప్రతి ఫిర్యాదుపై చట్టపరిధిలో విచారణ చేపట్టి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఫిర్యాదులపై జాప్యం వద్దు**

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ అందుబాటులోనే ప్రజలకు పోలీసు శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం, భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట

**పశువుల నమూనాల సేకరణ, రవాణాకు ప్రత్యేక వాహనం ప్రారంభం**

**మహబూబ్‌నగర్, అక్టోబరు 5, అక్షర కలం:**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పాడి రైతులకు అండగా నిలుస్తూ మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పశువుల వ్యాధి నిర్ధారణ, నమూనాల సేకరణ, సురక్షిత రవాణా కోసం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన వాహనాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.



ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో పశువులకు అకస్మాత్తుగా వ్యాధులు సోకినప్పుడు సకాలంలో నిర్ధారణ జరగక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రత్యేక వాహనం ఉపయోగపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పశువుల నుంచి రక్తం, మూత్రం తదితర నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వాటిని సురక్షితంగా ప్రయోగశాలకు తరలించడం ద్వారా వ్యాధులను త్వరగా గుర్తించవచ్చన్నారు. తద్వారా సకాలంలో చికిత్స అందించి పశువుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
వేగవంతమైన పరీక్షలతో సకాలంలో చికిత్స
కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో వేగంగా పరీక్షించి ఫలితాలను సంబంధిత పశువైద్యులకు వెంటనే చేరేలా సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణలో జాప్యం తగ్గడంతో పశువులకు సరైన సమయంలో సరైన చికిత్స అందించవచ్చన్నారు. అంటువ్యాధులు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమాల కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, ఫయాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులు, పశు వైద్యులు, ప్రయోగశాల నిపుణులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**జగిత్యాల, అక్టోబర్ 05: (అక్షర కలం**

సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు--2027 పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.
ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు--2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి, కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు, ఘాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య



సేవలు, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురి పుష్కర ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, మొత్తం రూ.226.41 కోట్ల మేర వివిధ శాఖల పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎండోమెంట్స్, ఇరిగేషన్, పీఆర్‌ఈడీ, ప్రజారోగ్యం, నీటి సరఫరా--పారిశుధ్యం, టూరిజం, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పనులు వివరాలు సంబంధిత అధికారులు వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో బోర్నపెల్లి, కమ్మునూరు, చిత్రవేణి గూడెం మరియు గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే ప్రజలకు, భక్తులకు కావలసిన వసతులు, పుష్కఘాట్లు, రోడ్లు, విద్యుత్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి గోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని పుష్కర ఘాట్లు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, పోలీస్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట




## లంకను గెలిచిన భారతం

### 45 పరుగులకే శ్రీలంక ఆలౌట్..
### 124 పరుగుల తేడాతో భరత్ విక్టరీ
### విధ్వంసం సృష్టించిన ఇషాన్ కిషన్

2026 ఆసియా క్రీడల రెండో క్రికెట్ సెమీ–ఫైనల్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఈ టోర్నీలో తొలిసారిగా అడుగుపెట్టిన భారత్.. వర్షం వచ్చినప్పుడల్లా భారత్‌ను ఎందుకు ఛాంపియన్‌గా పరిగణిస్తారో నిరూపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 169 పరుగులు చేసింది. ఆ తర్వాత 9.5 ఓవర్లలో శ్రీలంకను 45 పరుగులకే ఆలౌట్ చేసి.. 124 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున అభిషేక్ శర్మ మోస్ట్ సక్సెస్‌ఫుల్ బౌలర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ కేవలం 5 బంతుల్లో 2 పరుగులకే 2 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ఓవర్‌లోని చివరి మూడు బంతులకు శ్రీలంక వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల తర్వాత శ్రీలంక స్కోరు 43–7గా ఉండగా.. ఆ తర్వాతి ఐదు బంతుల్లో అభిషేక్ శర్మ బౌలింగ్ భారత్‌కు విజయాన్ని ఖాయం చేసింది. జపాన్‌లో నిషిన్ నగరంలోని కొరోగి స్పోర్ట్స్ పార్క్ స్టేడియం వేదికగా శ్రీలంక జట్టుతో జరుగుతున్న ఆసియా క్రీడల సెమీ–ఫైనల్ మ్యాచ్ లో భారత్ అద్భుతంగా రాణించింది. క్లిష్టమైన పిచ్ పై భారత్ అద్భుతంగా పోరాడి భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 170 పరుగు భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆరంభంలోనే అద్భుతమైన ప్రారంభం లభించింది. మొదటి 3 ఓవర్లలోనే అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లను వరుసగా పెవిలియన్ పంపి టీమిండియాను దెబ్బతీసింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ తడబడుతున్న సమయంలో యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ భయపడకుండా కౌంటర్ ఎటాక్ ప్రారంభించాడు. కేవలం 21 బంతుల్లో 38 పరుగులు సాధించి ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. వైభవ్ సూర్యవంశీ దాడితో భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 58/2 స్కోరుతో బలమైన స్థితిలో నిలిచింది. అయితే మిడిల్ ఓవర్లలో శ్రీలంక స్పిన్నర్లు మ్యాచ్ ను మళ్లీ తమ వైపు తిప్పుకున్నారు. సహన్ అరచ్చిగే బౌలింగ్‌లో వైభవ్ సూర్యవంశీ ఔట్ కాగా.. వనుజ సహన్ బౌలింగ్‌లో శ్రేయస్ అయ్యర్ (13) క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

## ప్రపంచకప్ కంటే గోల్డ్ మెడల్ గొప్పది

ఆసియా గేమ్స్ 2026లో బంగారు పతకం గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభవమని, ప్రపంచకప్ కంటే గొప్ప విజయమని టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అన్నాడు. ఆసియా గేమ్స్ 2026లో భారత్ పురుషుల క్రికెట్ టీమ్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. గురువారం శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ 124 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. శనివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. సెమీఫైనల్ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అక్షర్ పటేల్..తన అనుభవాలను పంచుకున్నాడు. గేమ్ విలేజ్‌లో ఉండటం ప్రత్యేక అనుభూతినిస్తోందని చెప్పాడు. 'ఏ జట్టు అయినా గెలవాలంటే గట్టిగా ప్రయత్నించాలి. మేం చేయాల్సింది మేం చేశాం. అయితే ఈ మ్యాచ్ ఆడేందుకు చాలా రోజులు ఎదురుచూడాల్సి వచ్చింది. వర్షం పడటం వల్ల మ్యాచ్‌లు జరగలేదు. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ జరిగినప్పటికీ జట్టులోని ప్రతీ ఒక్కరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఇదే పిచ్‌పై జరిగాయి. ఆ మ్యాచ్‌లు చూశాక ఈ వికెట్‌పై 140–150 పరుగులు చేస్తే గెలిచే అవకాశం ఉంటుందని అంచనా వేశాం. కానీ మేం అదనంగా(169) 10–15 పరుగులు ఎక్కువే చేశాం. మ్యాచ్ ఆరంభంలో బంతికి డ్రిఫ్ట్, టర్న్, బౌన్స్ బాగా లభించాయి. పాకిస్థాన్‌తో జరిగే ఫైనల్ మ్యాచ్ ఏ వికెట్‌పై ఆడిస్తారనే దానిపై ప్రస్తుతం మాకూ సమాచారం లేదు. దీని గురించి మాట్లాడాం కానీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. అయితే ఇక్కడి మైదానంలో మూడు వికెట్లు ఉన్నాయి. మూడూ దాదాపు ఒకేలా పగుళ్లతో కనిపిస్తున్నాయి. కాబట్టి ఏ వికెట్‌పై ఆడినా పిచ్ ప్రవర్తనలో ఎలాంటి తేడా ఉండే అవకాశం లేదు. ఇక్కడి భారతీయ రెస్టారెంట్ల నుంచి పార్సిల్ తెప్పించుకొని తింటున్నాం. తిండి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఇక్కడ మూడు, నాలుగు ఇండియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. వాళ్ల ఫుడ్ బాగా వండుతున్నారు. జపాన్‌లో క్రికెట్ ఎక్కువగా ఆదరన్న విషయం తెలిసిందే. కానీ వాళ్ళు చేస్తున్న కృషి మాత్రం అద్భుతం. మైదానంతో పాటు వాతావరణం విషయంలో వాళ్ళ పరిమితుల మేరకు మంచి ఏర్పాట్లు చేశారు.

## 148 ఏళ్ల క్రికెట్ చరిత్రలోనే ఇదే తొలిసారి..!

క్రికెట్ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రికార్డ్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. తొలి 30 ఓవర్లలోనే 300 పరుగులు చేసిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో గౌహతి వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో 406 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన భారత్.. శుభ్‌మన్ గిల్(130 బంతుల్లో 25 ఫోర్లు, 8 సిక్స్‌లతో 217 నాటౌట్), రోహిత్ శర్మ(75 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 101) విధ్వంసకర బ్యాటింగ్‌తో 29.1 ఓవర్లలోనే 300 పరుగులు చేసింది. మరో 39 బంతులు మిగిలి ఉండగానే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డ్ విజయాన్ని అందుకుంది. క్రికెట్ చరిత్రలోనే మరే జట్టు కూడా 30 ఓవర్లలోపు 300 పరుగులు చేయలేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడటంతో ఈ రికార్డ్ సాధ్యమైంది. 10 ఓవర్లలోనే 92పరుగులు చేసిన ఈ జోడీ.. 21.1 ఓవర్లలో 200 పరుగుల మైలురాయిని అందుకుంది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 200 పరుగులు చేసిన జట్టుగానూ భారత్ నిలిచింది. తొలి వికెట్‌కు 255 పరుగులు జోడించిన అనంతరం రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగినా.. క్రీజులోకి వచ్చిన కోహ్లీ దూకుడుగా ఆడాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## ఓటీటీలోకి 'మహేంద్రగిరి వారాహి'

తెలుగులో మైథలాజికల్ థ్రిల్లర్ సినిమాలకు క్రేజ్ భారీగానే ఉంది. డివోషనల్ ప్లస్ మిస్టరీ థ్రిల్లర్ జానర్ లో సినిమాలు చాలా అద్భుతంగా ఉంటాయి. ఇటీవల వచ్చిన మాస్ మహారాజ రవితేజ ఇరుముడి సినిమా ఇదే జానర్ లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అక్కినేని హీరో సుమంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మహేంద్రగిరి వారాహి' మూవీకూడా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ సాధించింది. సెప్టెంబర్ 11న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా కొత్త కథ, కథనంతో ప్రేక్షకులను మెప్పించింది. ఒక రాజ వంశాన్ని వందల ఏళ్లుగా వెంటాడుతున్న ఓ వింత శాపం.. ఆ కుటుంబంలోని మగవాళ్లు 33 ఏళ్లు దాటగానే అనుమానాస్పద పరిస్థితుల్లో మరణిస్తుంటారు. అయితే అసలు ఈ శాపం ఎందుకు వచ్చింది..? దాని వెనుక మహేంద్రగిరి వారాహి అమ్మవారికి ఉన్న సంబంధం ఏంటి..? ఇలాంటి ప్రశ్నల చుట్టూనే కథ నడుస్తుంది. వినూత్నమైన స్టోరీ కావడంతో ప్రేక్షకులను మెప్పించింది. అయితే 'మహేంద్రగిరి వారాహి' మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. అక్టోబర్ 2 న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెల్లడైంది. ఇక ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానుంది.

## అన్నీ మన చేతుల్లో ఉండవు..

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ది ప్యారడైజ్'. ఇందులో జడల్ తల్లి పాత్రలో బాలీవుడ్ నటి సోనాలి కులకర్ణి నటించారనే సంగతి తెలిసిందే. సమ్మక్క అనే క్యారక్టర్ లో ఆమె అద్భుతంగా నటించారు. ఒక విధంగా సినిమా కథంతా ఆమె చుట్టూనే తిరుగుతుంది. అందుకే ఒకానొక సమయంలో ఈ చిత్రానికి 'సమ్మక్క' అనే టైటిల్ పెడితే ఎలా ఉంటుందో అని మేకర్స్ ఆలోచన కూడా చేశారు. సినిమాలో ఆమె పాత్రకు అంత ప్రాధాన్యత ఉంది. తాజాగా సోనాలి తన పాత్రపై, సినిమాపై వస్తున్న నెగెటివ్ టాక్ పై స్పందించారు. 'ది ప్యారడైజ్' మూవీకి ప్రీమియర్ షోల నుంచే డివైడ్ టాక్ ఉంది. విశ్లేషకుల నుంచి మిక్స్‌డ్ రివ్యూలు వచ్చాయి. సినిమా కోసం నటీనటులు ఎంత నిజాయితీగా కష్టపడి పనిచేసినా.. చివరకు ప్రేక్షకులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఎవరూ ముందుగా చెప్పలేరని సోనాలి కులకర్ణి అన్నారు. తుది ఫలితం మన చేతుల్లో ఉండదని, అలా అని కష్టపడడం మానేయకూడదని పేర్కొన్నారు. ప్రతి సినిమాకు ఒకే విధమైన రిజల్ట్ రాదని, ఈ విషయాన్ని గ్రహించాలని ఆమె అన్నారు. సినిమా రిజల్ట్ గురించి ముందే ఆలోచించకుండా, కేవలం తమ పనిపై మాత్రమే నటీనటులు దృష్టి పెట్టాలని, ఒక యోగిలా పని సోనాలి సూచించారు. 'ప్యారడైజ్'కు మొదటి రోజు నుంచే మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయని, అయితే అదే సమయంలో సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన అందుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు సోనాలి. ముఖ్యంగా నిర్మాతకు మంచి ఫలితం దక్కడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. "మనం ఎంత అంకితభావంతో పనిచేసినా, పాత్రలో ఒదిగిపోయినా, ఫలితం మన చేతుల్లో ఉండదు. కథలో ఆ పాత్ర ఎలా సరిపోతుంది?, దర్శకుడు ఆ పాత్రను ఎలా మలిచాడు? ఎడిటర్ ఎంత వరకు న్యాయం చేశాడు?, టెక్నికల్ అంశాలన్నీ కలిసొచ్చాయా లేదా? అనే దానిపై ఫలితం ఆధారపడి ఉంటుంది" అని సోనాలి అభిప్రాయపడ్డారు. సొనాలీ కులకర్ణి మరాఠీ, హిందీ, తమిళం, గుజరాతీ చిత్రాలతో పాటుగా ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లోనూ నటించారు. గతంలో అక్కినేని నాగార్జున నటించిన 'అగ్నివర్ష్' అనే హిందీ సినిమాలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు 'ది ప్యారడైజ్' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు, ఈశ్వరీ రావు, రాజా రవీంద్ర కీలక పాత్రల్లో కనిపించగా.. నానికి జోడీగా కయాదు లోహర్ నటించారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అర్జీ ఏదైనా... పరిష్కారం పక్కా కావాలి

## -- ప్రజావాణి ఫిర్యాదుల పెండెన్సీ తగ్గించడంపై కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



అన్ని స్థాయిలలో ప్రజావాణి ఫిర్యాదుల పెండెన్సీ తగ్గించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



మండల, డివిజన్ స్థాయి ప్రజావాణిలో స్థానిక సంస్థలు, రెవెన్యూ, అంశాలకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదుల పెండేన్సీ ఎక్కువగా ఉందని, వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి లను ఆదేశించారు. జిల్లా అధికారులందరూ గతంలో ఆదేశించినట్లుగానే హాస్టళ్ల తనిఖీ నిర్వహించి తప్పనిసరిగా నివేదిక సమర్పించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 11 అంశాలలో సాధించిన లక్ష్యాలపై ఈనెల 6లోగా నివేదిక సమర్పించాలని, త్వరలోనే నిర్వహించనున్న" దిశ" సమావేశానికి అధికారులందరూ నివేదికను సమర్పించాలని, ప్రజాప్రతినిధుల ద్వారా ,సీఎం కార్యాలయం, వీఐపీలు, చీఫ్ సెక్రటరీ ,ప్రజావాణి, సిపిఆర్ఓ ద్వారా వచ్చిన రిఫరెన్సుకు తీసుకున్న చర్య పై రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, సెప్టెంబర్ నెల పర్యటన వివరాలను తక్షణమే సమర్పించాలని, ప్రతిరోజు వార్తాపత్రికలలో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖల అధికారులు స్పందించడమే కాకుండా, తీసుకున్న చర్యను లేదా వివరణను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ నెల 5 నుండి 12 వరకు సమాచార హక్కు చట్టంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా అధికారులందరూ వారి వద్ద పెండింగ్లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, అప్పీల్ దరఖాస్తులపై నిర్దేశించిన ప్రొఫార్మాలో సమాచారం ఇవ్వాలని, సమాచార చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నిటిని ఎప్పటికప్పుడు పారదర్శకంగా పరిష్కరించాలని చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న పత్తి, ధాన్యం సేకరణకు ఏర్పాట్లతోపాటు, పర్యవేక్షణ చేయాలని, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు పరిమితికి మించి వినియోగించే అవకాశం ఉన్న ప్రాంతాల సంఖ్య ప్రతి నెల పెరుగుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అంతటా ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవడం, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి పైప్లైన్ లీకేజీలు ఉంటే వెంటనే అరికట్టాలని, విబిజి రాంజీ కింద నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో పెద్ద ఎత్తున నీటి సంరక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఎక్కడైనా తాగునీటి కొరత ఉంటే అవసరమైతే నీటి వనరులు అద్దెకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాల్టా అనుమతి లేకుండా కొత్త బోర్లు తవ్వేందుకు వ్యక్తులకు, సంస్థలకు అనుమతి మంజూరు చేయవద్దని, ఈనెల 8 లోగా చేయూత పెన్షన్లు దరఖాస్తులను పరిశీలించి పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై రూపొందించిన ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ అధికారులందరి చేత చేయించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖ 55, ఇతర శాఖలకు 86 మొత్తం 141 దరఖాస్తులను ప్రజలు సమర్పించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# జర్నలిస్టులకు ఏఐ సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

అక్షరకలం నల్గొండ

ఈనెల 12 న నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాగార్జునసాగర్ మరియు పరిసర ప్రాంతాల వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు సోషల్ మీడియాపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియాలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్లు హాజరై జర్నలిస్టులకు శిక్షణ ఇస్తారని, ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అందువల్ల ఈ వర్క్ షాప్ కు హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు వారి పేర్లను ఈనెల 8 లోగా, నల్గొండలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సహాయ సంచాలకుల వద్ద నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. 75 మందికి నించకుండా ఈ వర్క్ షాప్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని నాగార్జునసాగర్, పరిసర ప్రాంతాల వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షరకలం నల్గొండ

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ నందు సబ్ - ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ పరీక్ష కొరకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ తెలిపారు. నల్లగొండ జిల్లా మరియు యాదాద్రి-భువనగిరి జిల్లాలకు సంబంధించిన (100) మంది అభ్యర్థులకు ఎస్ఐ, పిసి లకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున డిగ్రీ /పిజి పూర్తి చేసిన ఎస్సి, యస్టి, బిసి, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు నేటి నుండి నుండి 8వ తేదీ వరకు ఆఫ్ లైన్ దరఖాస్తులను టి జి ఎస్సి స్టడీ సర్కిల్ గాయత్రి నగర్ కాలనీ శ్రీ సాయి భారతి డిగ్రీ కాలేజి సెకండ్ ఫ్లోర్ హైదరాబాద్ రోడ్ నల్గొండ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ రిజర్వేషన్ రేషియో ప్రకారం డిగ్రీ మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడుతుంది. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సులో శిక్షణ పొందుతున్న వారిలో ఎస్ఐ, పిసి అర్హతలు కలిగిన అభ్యర్థుల శిక్షణ కాలం పొడగించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు వారు దరఖాస్తు చేసిన ఎస్ఐ, పిసి రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ, టిసి, కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్ ఫోటోలు అందజేయాలని, శిక్షణ కార్యక్రమం ఈనెల 12 వ తేదీ నుండి డిసెంబర్ 20 వరకు నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం పోన్ నెం. 8465035932 , 9603167257 , 9010895239 ను సంప్రదించాలని తెలిపారు.

# కమిషనర్ దివ్యను కలిసిన జెడ్పీ సీఈఓల నూతన అసోసియేషన్



అక్షరకలం నల్గొండ

ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా పరిషత్ సీఈఓ లు, డిప్యూటీ సీఈవోల ఎన్నికలలో గెలుపొందిన నూతన అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య ను ఆమె చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ మరియు జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అడిషనల్ కమిషనర్ రవీందర్ ను కూడా కలిసినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకోవాలి

తుంగతుర్తి అక్టోబర్ 05(అక్షర కలం)

పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. తుంగతుర్తి మండలం సంగ్యం గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపు కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవిత రాములు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్ల పాలనపై పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు. ప్రభుత్వ విధానాలపై తమ అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా వ్యక్తం చేసేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు నమోదు చేసుకునే విధానం, అవసరమైన వివరాలపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టభద్రులు మల్యాల రాములు, వీరబోయిన లింగయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జటంగి రవి, మాతంగి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఎంపిక

చిట్యాల: అక్టోబర్ 5, (అక్షర కలం )

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు త్రోబాల్ క్రీడలో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని అనురాగ్ యూనివర్సిటీలో అక్టోబర్ 4న నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రో బాల్ ఎంపిక పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సబ్‌జూనియర్ బాలికల విభాగంలో కొత్తపల్లి సహస్ర, బాలుర విభాగంలో షేక్ సోను సోహెల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబర్ 30, 31, నవంబర్ 1 తేదీల్లో పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో




నిర్వహించనున్న జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని క్రమశిక్షణతో సాధన చేయాలని, పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు. జాతీయస్థాయికి ఎంపికైన సహస్ర, సోను సోహెల్‌లను అభినందిస్తూ, వారి భవిష్యత్ క్రీడా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు...

# వివో ఏలు కోల్పోయిన వేతనాలు వెంటనే చెల్లించాలి

## --మాధవిని కులం పేరుతో దూషించి దాడి చేసిన అమర్నాథ్ అరెస్టు చేయాలి

## --లేకపోతే ఉద్యమాన్ని ఉధ్రుతం చేస్తాం

## --కలెక్టరేట్ ధర్నాలో ఎండి సలీం హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



గుర్రంపోడ్ మండలంలో ఏపిఎం సీసీల నిర్లక్ష్యంతో వివో ఏలు కోల్పోయిన నాలుగు లక్షల 35 వేల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ గుర్రంపోడు మండలం లో 2025 సెప్టెంబర్ నుండి 2026 సెప్టెంబర్ వరకు ఏపీఎం సీసీల నిర్లక్ష్యంతో గ్రేడింగ్ కొట్టకపోవడం వల్ల 87 సార్లు నాలుగు లక్షల 35 వేల వేతనాలు కోల్పోయారని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకనే 26 రోజులుగా సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ సమ్మెను ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరింత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో వివోఏ గా పనిచేసిన గనిపెల్లి మాధవి పైన అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త కుప్పల అమర్నాథ్ కులం పేరుతో దూషించి దాడి చేయడం ఏమైనా చర్యని అతను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వివో ఎల కు పని భారాన్ని పెంచి ఏపిఎం సీసీలు వేధిస్తున్నారని వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య, పొడిచేటి సులోచన, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, కోశాధికారి చంద్రకళ జిల్లా నాయకులు రేణుక మంత్రాల మంగమ్మ, ఎడవెల్లి పాపయ్య, రమావత్ దశరథ లక్ష్మి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల ప్రజావాణికి 6 వినతులు.

అక్షరకలం /మల్యాల :

మల్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.?ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శ..

అక్షరకలం/?మల్యాల :అనారోగ్యం, ఇతర కారణాలతో మరణించిన నియోజకవర్గానికి చెందిన పలు కుటుంబాలను చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం పరామర్శించి ఓదార్చారు.?మల్యాలకు చెందిన జవ్వాజి లచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే సత్యం లచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.?అలాగే, ముత్యంపేట (కొండగట్టు) గ్రామానికి చెందిన బుర్ర నరేష్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా నరేష్ కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి ,దొంగ ఆనందరెడ్డి,సర్పంచ్ దారం ఆదిరెడ్డి,ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, మ్యాక లక్ష్మణ్ ,బట్టు విజయ్ ,ముధం మల్లేశం, కోరపు వెంకటేష్ , గణేష్, దుస వెంకన్న, లక్ష్మణాచారి, సాయిరెడ్డి, ఆగంతపు వంశీ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం నాదే

**నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి అశోక్ కుమార్**

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ముచ్చమటలు పట్టించడం ఖాయం**

**-స్వతంత్ర అభ్యర్థిగా ఖమ్మం-వరంగల్-నల్గొండ బరిలోకి**

**-బీసీ, ఎస్సీ, ఎస్టీలను పక్కనబెడితే ప్రధాన పార్టీలకు పాతర తప్పదు**

**-నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతున్న**

**నాకే గ్రాడ్యుయేట్ల మద్దతు**

**-నాన్ లోకల్ గో బ్యాక్' నినాదంతో ఉద్యమిస్తా -- అశోక్ సార్**



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఖమ్మం-వరంగల్-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు పాలకూరి అశోక్ సార్ ప్రకటించారు. సోమవారం నల్లగొండలోని ఎస్వీఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత, 90 వేల రెండో ప్రాధాన్యత ఓట్ సాధించి ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని, బీఆర్ఎస్ ఓటమికి కారణమయ్యానని గుర్తుచేశారు. 90 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను పక్కనబెట్టి కాంగ్రెస్ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి టిపిసిసిని రెడ్డి కాంగ్రెస్‌గా మార్చిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం స్థానాలు బీసీలకు ఇస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ కూడా ఓసీలకే టికెట్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని, నిరుద్యోగులు, బీసీలు ఆ పార్టీలను బొంద పెట్టడం ఖాయమన్నారు. ?గత 15 ఏళ్లుగా నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాడానని, 18 కేసులు ఎదుర్కొంటూ మూడుసార్లు ఆమరణ నిరాహార దీక్ష చేశానని తెలిపారు. తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా ఉచితంగా, తక్కువ రుసుముతో లక్షలాది మందికి విద్యాబోధన చేశానని వివరించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 13 వేల పోస్టులిచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. గ్రూప్-1, 2, 3 ప్రకటనలు, పవర్ సెక్టార్‌లోని 5,300 పోస్టులు, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ?హైదరాబాద్ నాన్-లోకల్స్, ఆంధ్రా పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, శివసేన స్ఫూర్తితో 'నాన్ లోకల్ గో బ్యాక్' నినాదంతో ఉద్యమిస్తానని హెచ్చరించారు. బడ్జెట్‌లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించి, ఉచిత విద్య, వైద్యం అందించినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో కేవీ గౌడ్, ప్రణీత్, నవీన్ రెడ్డి, కిరణ్, రవి, కొండల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలోని ఎన్ఎస్పి భూముల ఆక్రమణలపై కలెక్టర్‌కు వినతి




అక్షరకలం నల్గొండ

?మిర్యాలగూడ పట్టణంలో కోట్ల రూపాయల విలువైన ఎన్ ఎస్ పి (నాగార్జునసాగర్ ప్రాజెక్ట్) భూములు, భవనాల ఆక్రమణలను అడ్డుకోవాలని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమద కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఎన్ఎస్పి స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను, వ్యాపారాలను వెంటనే తొలగించి, రక్షణ గోడలు లేదా కంచెలు ఏర్పాటు చేయాలని కృష్ణారెడ్డి కోరారు. అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలను ఈ సొంత భూముల్లోనే నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గాదె వినోద్ రెడ్డి, బైరు సైదులు గౌడ్, చిత్రం శ్రీనివాస్, సతీష్ కుమార్, కలీం సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్ఫానీ దర్గా 24 వ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



అక్షర కలం, అందోలు:

సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉర్సు ముగింపు సందర్భంగా దర్గాలో ప్రత్యేక దీపారాధన, ప్రార్థనా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఉర్సు ముగింపు కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయ ప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి) హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గాలకు కులమతాలకు అతీతంగా ప్రజలు తరలివస్తారని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్ కుమార్, దర్గా నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో నూతన పెయింట్ షాప్ ఏర్పాటు...

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**గుజ్జ యుగేందర్ రావు**



తుంగతుర్తి,అక్టోబర్ 5( అక్షర కలం)

తుంగతుర్తి మండల కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ కింద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్షిత్ శివ సాయి పెయింట్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పెయింట్ షాప్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాప్ యజమాని గుండగాని క్రాంతి కుమార్-లావణ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,గుండగాని రాములు,గుండగాని దుర్గయ్య,పోలెపాక రామచంద్రు,గుణిగంటి యాదగిరి,దాసరి శ్రీను,సాయిలు,మిన్నయ్య,మల్లయ్య, గోపాల్,యాదగిరి,జలగం వెంకన్న,శ్రీను,తొట్ల రవి ,గుండగాని మధు ,గుణిగంటి భార్గవ్,గణేష్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆర్థిక సాయం



అక్షరకలం బీబీనగర్

?యాదాద్రి భువనగిరి జిల్లాలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని 400 గొర్రెలను కోల్పోయిన బాలబోయిన కిష్టయ్య యాదవ్ కుటుంబాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య పరామర్శించారు. సుమారు రూ. 50 లక్షల నష్టంతో కుంగిపోయిన ఆ కుటుంబానికి 'బీర్ల అనిత -- ఐలయ్య ఫౌండేషన్' తరఫున రూ. 50,000 తక్షణ సాయం అందించారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసానిస్తూ, బాధితులను సమాజం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సబ్‌స్టేషన్లకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి

**-- ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్‌కు 2 ఎకరాలు కేటాయించాలి**

**-- అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలి**

**-- కొల్లూరు మిగులు భూమిని స్థానిక అవసరాలకే వినియోగించాలి**

**-- కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

పటాన్‌చెరు నియోజకవర్గంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. సోమవారం సంగారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే.. ఘనాపూర్, ఈదుల నాగులపల్లి, కర్దనూరు చౌరస్తా, వెలిమల తండా ప్రాంతాల్లో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇస్నాపూర్ నూతన పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి సర్వే నంబర్ 496లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం కేటాయించిన 145 ఎకరాల్లో మిగిలిన సుమారు 25 ఎకరాలను ఇతర అవసరాలకు కేటాయించకుండా స్థానిక ప్రజల అవసరాలకే వినియోగించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ భూమిలో మోడల్ మార్కెట్, హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు అంశాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఆగ్రహం..

**మురుగునీటి కాలువల పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**



రాయికల్ అక్టోబర్ 5(అక్షర కలం): పట్టణంలోని చెరువులను మురుగునీటి కాలుష్యం నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో చేపట్టాల్సిన పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో ముందుకు సాగడం లేదని బీజేపీ ఫ్లోర్ లీడర్ కల్లెడ చిన్న ధర్మపురి ఆరోపించారు. ఐదో, ఆరో వార్డుల నుంచి చెరువుల్లోకి చేరుతున్న మురుగునీటి కాలువలను మళ్లించే నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలోని ఐదో, ఆరో వార్డుల్లో బీజేపీ కౌన్సిలర్లతో కలిసి ఆయన మురుగునీటి కాలువల సమస్యను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం చెరువుల మరమ్మతులు, మురుగునీటి మళ్లింపు పనుల కోసం రూ.3 కోట్ల 14 లక్షల నిధులు కేటాయించినప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పట్టణం నుంచి వెలువడే మురుగునీరు నేరుగా చెరువుల్లో కలవకుండా మళ్లింపు కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. సుమారు నాలుగు నెలల క్రితం డీఈ, ఏఈ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మురుగునీరు చెరువుల్లో కలవడం వల్ల నీటి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కోరారు.
మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఫ్లోర్ లీడర్‌తో పాటు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణ ప్రజలు తమకు ప్రతిపక్ష హోదా కల్పించిన నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణంలోని సమస్యలపై నిరంతరం పోరాడుతూ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని వారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, ఐదో వార్డు కౌన్సిలర్ కున్నారపు మానస, ఆరో వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక, 11వ వార్డు కౌన్సిలర్ పూరె శ్రీధర్, నాయకులు సురేష్, భూమేష్, రాము తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం వినూత్న హరిత అడుగులు

**సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఏరియాలో ఆయిల్ పామ్ తోటల పెంపకానికి శ్రీకారం**

మందమర్రి, అక్టోబర్ 05 అక్షర కలం:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు తవ్వకాలు పూర్తయిన భూములను పునరుద్ధరించి, వాటిని పర్యావరణహితంగా, నిలకడైన ప్రయోజనాల కోసం వినియోగించే దిశగా మరో మహత్తర ఘట్టానికి శ్రీకారం చుట్టింది. సింగరేణి సిఎండి డాక్టర్ బుధ ప్రకాష్ జ్యోతి దిశానిర్దేశంలో గనుల తవ్వకం ముగిసిన ప్రాంతాలలో వ్యవసాయం, వ్యవసాయ, అటవీ, ఉద్యానవన పెంపకానికి ప్రాధాన్యత ఇస్తూ, సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ కార్పొరేట్ జిఎం బి సైదులు పర్యవేక్షణలో, వారి మార్గదర్శకాలను అనుసరించి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ నాయకత్వంలో ఏరియాలో మూసివేసిన కేకే-2 భూగర్భ గని ఆవరణలో ఆయిల్ పామ్ తోటల పెంపకం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్, శాంతిఖని గనుల గ్రూప్ ఏజెంట్ ఎస్ సంతోష్, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి డి రాంబాబు, బెల్లంపల్లి రీజియన్ అటవీ విభాగం డిజిఎం హరి నారాయణ, వివిధ విభాగాల హెచ్ఓడి లు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, 135 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి చరిత్రలోనే, బొగ్గు గనుల భూముల్లో ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని చేపట్టడం ఇదే ప్రథమం కావడం విశేషమన్నారు.

# అమూల్ ప్రారంభోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు.....

- బ్రాహ్మణపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.....



**మెదక్, అక్టోబర్ 03(అక్షర కలం)**

మెదక్ జిల్లా బ్రాహ్మణపల్లిలో అమూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బ్రాహ్మణపల్లిలోని కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, బందోబస్తు విధులు తదితర ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులతో సమీక్షించారు. వీఐపీల రాక సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బందోబస్తులో విధులు నిర్వహించే సిబ్బందికి తమకు కేటాయించిన ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉండాలని ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరయ్యే నేపథ్యంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి.... - డిఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్.....



**మెదక్, అక్టోబర్ 05(అక్షర కలం)**

ప్రజావాణి దరఖాస్తులను దక్షిణ తక్షణమే పరిష్కరించాలని డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్ సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశ మందిరంలో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా భూభారతి 24 ,ఇందిరమ్మ ఇండ్లు 15, పెన్షన్లు 3, ఇతర 37 మొత్తం 79 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, శాశ్వత పరిష్కారంచూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా యువనేత

## మానవత్వం అంటే సాయం చేయడమేనని నిరూపించారు యువనేత ఆసర్ల రాజు యాదవ్

**అక్షర కలం సిద్దిపేట అక్టోబర్ 05:**

నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన చొప్పరి సాయిలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం ఒక్కసారిగా దిక్కుతోచని స్థితిలో పడింది. అంత్యక్రియలకు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న పాలమాకుల యువనేత ఆసర్ల రాజు యాదవ్ వెంటనేస్పందించారు.హుటాహుటిన మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. "ఏ అవసరం వచ్చినా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు.నిరుపేద కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచి, ఉదారత చాటుకున్న యువనేత ఆసర్ల రాజు యాదవ్ ను గ్రామస్తులు, బంధువులు అభినందించారు. యువతలో



ఇలాంటి సేవా గుణం ఉండడం గ్రామానికి గర్వకారణమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి....

## - అధికారుల సమన్వయం తో గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి.....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్......

**మెదక్, అక్టోబర్ 05(అక్షర కలం)**

దేశంలోనే తొలిసారి.. జాతీయ రహదారి వెంట 35 వేల జీడిమామిడి మొక్కలు -రామాయంపేట--సిద్దిపేట మధ్య ఎన్ హెచ్ -765డీజీ వెంట భారీ ప్లాంటేషన్ కార్యక్రమన్నీ ఈ నెల 6న ప్రారంభించనున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, అధికారుల సమన్వయం తో గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారుకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గవర్నర్ పర్యటన విజయవంతం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు ఈ నెల 6న మెదక్ జిల్లాలో పర్యటించనున్నారనీ, పర్యటనలో భాగంగా దేశంలోనే తొలిసారిగా జాతీయ రహదారి వెంట 35 వేల జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని రామాయంపేటలో ప్రారంభించనున్నారని తెలిపారుజాతీయ రహదారి వెంట ఒకేసారి ఇంత భారీ స్థాయిలో జీడిమామిడి మొక్కలు నాటడం దేశంలోనే ఇదే తొలిసారన్నారు.జాతీయ రహదారి వెంబడి అందుబాటులో ఉన్న భూమిని ఉత్పాదకంగా వినియోగించుకోవడంతో పాటు



పచ్చదనాన్ని,పర్యావరణ సుస్థిరత ప్రోత్సహించే లక్ష్యంతో భారతదేశంలో చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమాన్ని గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా సాయంత్రం 3.30 గంటలకు రామాయంపేటలోని అమోఘ్ హోటల్ సమీపంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభిస్తారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

**- ఐడిఓసి లో నషా ముక్త్ భారత్ ర్యాలీ ప్రారంభం.....**

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గవర్నర్ మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)కి చేరుకుంటారనీ,2.40 గంటలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించే నషా ముక్త్ భారత్ ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. 2.50 గంటలకు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యులతో భేటీ అవుతారు. అనంతరం నూతనంగా ఎన్నికైన భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమావేశమవుతారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఐడీఓసీ నుంచి రామాయంపేటకు బయలుదేరి, 3.30 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారనీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గవర్నర్ పర్యటనను విజయవంతం కోసం పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సెక్యూరిటీ,ట్రాఫిక్ ,లాంటి పటిష్ఠ భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశ అనంతరం ఐ డి వో సి లో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను. అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి ,డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అటవీ అధికారి జో జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంక్షేమ అధికారి హేమా భార్గవి,డి ఎస్ పి ప్రసన్న కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి కొత్తగూడెం పేరు పెట్టాలని డిమాండ్

## అఖిలపక్ష నేతలు అదనపు కలెక్టర్ పి.శ్రీజకు వినతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం: కొత్తగూడెం రెవెన్యూ పరిధిలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, కళ్యాణ మండపం మరియు ఇతర నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలపై కొత్తగూడెం పేరు పెట్టాలని ఖమ్మం నగరంలోని కొత్తగూడెం ప్రాంతానికి చెందిన 14వ మరియు 15వ డివిజన్ల అఖిలపక్ష నేతలు. పగడాల మల్లేష్,యర్రబోయిన గోవిందరావు, చేతుల నాగేశ్వరరావు, మొర్రిమేకల కోటయ్య, రావుల హనుమంతరావు, డిమాండ్ చేస్తూ ఈరోజు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ టి. శ్రీజకు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొత్తగూడెం రెవెన్యూ పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం, కళ్యాణ మండపం తదితర నిర్మాణాలు చేపడుతున్న విషయం విదితమే. అయితే, ఈ నిర్మాణాలకు సంబంధించి పత్రికా మరియు ఇతర ప్రచార మాధ్యమాలలో ఈ ప్రాంతాన్ని అల్లీపురం పేరుతో పేర్కొనడం స్థానిక ప్రజల దృష్టికి వచ్చిందని తెలిపారు. వాస్తవానికి, దేవాలయ నిర్మాణం జరుగుతున్న



స్థలం, పి.బి. నగర్ ప్రాంతం మరియు సంబంధిత భూములు, సర్వే నంబర్లు అన్నీ కొత్తగూడెం రెవెన్యూ పరిధిలోనే ఉన్నాయన్నారు.అటువంటప్పుడు, కొత్తగూడెం ప్రాంతంలో నిర్మిస్తున్న ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక కట్టడాలకు అల్లీపురం పేరును మాత్రమే ప్రస్తావించడం వల్ల స్థానిక ప్రజలలో కొంత అసంతృప్తి నెలకొంటోంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కొత్తగూడెం ప్రాంత ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశంగా మారిందని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను మరియు వాస్తవ రెవెన్యూ పరిధిని పరిగణనలోకి తీసుకొని, టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, కళ్యాణ మండపం మరియు ఇతర నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలు, ప్రారంభోత్సవ ఫలకాలు, అధికారిక రికార్డులు, ప్రచార ప్రకటనలు మరియు ఇతరత్రా అన్ని సందర్భాలలో 'కొత్తగూడెం' లేదా'కొత్తగూడెం-అల్లీపురం రోడ్డు' అనే పేరును స్పష్టంగా పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కొత్తగూడెం ప్రాంత ప్రజలు అఖిలపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక పెద్దల సమక్షంలో చర్చించి, ఏకాభిప్రాయంతో తీర్మానం చేయడం జరిగిందని గౌరవ మంత్రి వర్యులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి,కొత్తగూడెం ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అఖిల పక్ష నాయకులు మాకెనబోయిన నాగేశ్వరరావు, పల్లెబోయిన పుల్లారావు, బొమ్మిశెట్టి లక్ష్మినర్సయ్య, పొదిల ఉపేందర్, యర్రబోయిన వెంకటయ్య, నాగటి శేషయ్య, పర్వత సైదులు, పొదిల రామారావు, బొమ్మిశెట్టి భాస్కర్, చామకూరి శంఖర్, చిర్ర శంఖర్, పడగాల వెంకటేశ్వర్లు, దంతాల నాగరాజు, షేక్.మీరా, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, లింగనబోయిన దాసు, బండ్ల వెంకటేశ్వర్లు, కర్రి కృష్ణ,మొర్రిమేకల వెంకటనారాయణ, అమరయ్య, చిగంటి శ్రీను, పగడాల అనంతరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాళ తదితరులతో కలిసి నేలకొండపల్లిలో నర్సింహారావుకు పరామర్శ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మీ భర్త నర్సింహారావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ విషయం తెలియగానే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం తదితరులు సోమవారం మధ్యాహ్నం నేలకొండపల్లి వెళ్లి నర్సింహారావును పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల గురించి సతీమణి వెంకటలక్ష్మి, కుటుంబ సభ్యులను రవిచంద్ర,మధు, ఉపేందర్ రెడ్డిలు అడిగి తెలుసుకున్నారు, నర్సింహారావు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఐటిడిఎ, పిఓ,సానుకూల స్పందన.

**అక్షర కలం / భద్రాచలం**

నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులుఐటిడిఎ, పిఓ,బి.రాహుల్ ని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సమావేశంలో కొన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వినతి పత్రాన్ని పీవోకు సమర్పించగా, పీఓ సానుకూలంగా స్పందించినారు. భద్రాచలం ఐటిడిఎ పరిధిలోని 63 ఆశ్రమ పాఠశాలలు, 32 గురుకుల కళాశాలల్లోని దాదాపు 25 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కావలసిన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చు కార్యక్రమమును ది. 09.10.2026 తేదీ నుండి చేపట్టుటకు పి ఓ ఆమోదించినారు. అదే విధంగా కంటి చూపు తక్కువగా ఉన్న వారికి కంటి శస్త్ర చికిత్సా శిబిరాలు నిర్వహించాలని, ఐఆర్సిఎస్ హాస్పిటల్కు బయోకెమిస్ట్రీ ఎనలైజర్ తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా బాధితుల సహాయం కొరకు అందించగలమని, పాల్వంచలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కేన్సర్ నిర్ధారణ, మూత్రపిండాలు చెడిపోయిన వారికి డయాలసిస్ సెంటర్, రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు నిధులు సమకూర్చుటకు చర్యలు చేపడతామని పీవో సానుకూలంగా స్పందించి తెలిపినారు. వారికి ధన్యవాదములు తెలుపుతూ కార్యవర్గం సత్కరించినారు.ఈ కార్యక్రమంలో డా,,ఎస్ఎల్ కాంతారావు చైర్మన్, చల్లగుళ్ల నాగేశ్వరరావు వైస్ చైర్మన్, టి.వి. బాలయోగి ట్రెజరర్, వై.సూర్యనారాయణ స్టేట్ కమిటి మెంబర్, జిల్లా కమిటి మెంబర్స్ పల్లంటి దేశప్ప, హరిశ్చంద్ర నాయక్, బిబిజి తిలక్, యంబి సర్సారెడ్డి, కందెలవాల సతీష్, ఆదినారాయణ పాల్గొన్నారు.



# ఇల్లందు పట్టణంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇల్లందు మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన బిఆర్ ఎస్ నాయకులు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి.**

ఇల్లందు పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సీనియర్ పట్టణ నాయకులు మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో ప్రధానంగా మంచినీటి సమస్య ను నివారించాలని, వార్డులలో మురికి కాలువల శుభ్రత లేకపోవడం, కోతుల బెడద, వీధి కుక్కల బెడద దోమల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కమిషనర్ వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దుల్ జబ్బార్, ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, టీజీ బి కేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎం డి.జాఫర్ బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎలమంద వాసు,నారపాక వసంత్ , రాచపల్లి శ్రీనివాస్ , మురళి, గడ్డి శీను, పరకపల్లి రవి, సర్దార్ భాయ్ , వైకుంఠం,ఎస్ కే. సాదిక్,ఇల్లందు మండల నాయకులు దేరంగుల పోశం, ఇల్లందు పట్టణ యువజన నాయకులు మునిగంటి శివ, తెలంగాణ ఉద్యమకారులు రాంలాల్ పాసి పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955